# క్రీస్తు మరల వచ్చినప్పుడు ఏమి చెయ్యడు?

క్రొత్త నిబంధనలో క్రీస్తు రెండవ రాకడకు – క్రీస్తు యొక్కయు, దేవ దూతల యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు సాక్ష్యాలున్నాయి (యోహాను 14:3; అపో. 1:11; హెబ్రీ. 9:28). రెండవ రాకడను గూర్చి చాలా ఊహలున్నాయి. ఈ ప్రశ్నను వ్యతిరేకార్థంతో చదివేలా చేస్తుంది: ఆయన వచ్చినప్పుడు, యేసు చేయని కొన్ని సంగతులను మనం గమనిద్దాం.

## ఆయన భూ సంబంధమైన రాజ్యాన్ని స్థాపించడు

సింహాసనం మీద ఆసీనుడగుటకే క్రీస్తు లేపబడ్డాడు (అపో. 2:30, 31), ఆయన యిప్పుడు ఏలుతున్నాడు (హెబ్రీ. 1:3; ఎఫెసీ. 1:20). ఆయన తన రాజరికపు హక్కులను ఉపయోగించుకొంటున్నాడు.

రాజ్యం "సమీపమై యున్నదని" బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించాడు (మార్కు 1:15). "దేవుని రాజ్యము మీ దగ్గరకు వచ్చి యున్నదని" ప్రకటించునట్లు ప్రభువు డెబ్బది మందికి ఆదేశించాడు (లూకా 10:9). రాజ్యము వచ్చునట్లుగా ప్రార్థించుడని ఆయన తన శిష్యులకు నేర్పించాడు (మత్తయి 6:10), మరియు వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చువరకు మరణము రుచి చూడరని ఆయన తెలియజేశాడు (మార్కు 9:1). ఈ లేఖన భాగాలు సత్యం చెప్పినట్లయితే, రాజ్యం వచ్చిందన్న మాటే.

తరువాత క్రొత్త నిబంధనలో రాజ్యము ఉనికిలో ఉన్నట్టు పలుకబడింది (కొలస్సీ. 1:13; హెబ్రీ. 12:28). 1 కొరింథీ. 15లో, రెండవ రాకడను గూర్చి మాట్లాడిన పిమ్మట, క్రీస్తు ప్రభువు, "... తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును; అప్పుడు అంతము వచ్చును" అని పౌలు తెలిపాడు (24 వ.). "ఎందుకనగా తన శత్రువులనందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్య పరిపాలన చేయుచుండవలెను. కడపట నశింపజేయబడు శత్రువు మరణము" అని కూడా అదే అధ్యాయంలో అతడు ప్రకటించాడు (25, 26 వచనాలు).

గనుక, క్రీస్తు రాజ్యాన్ని స్థాపించడానికి రాబోవడం లేదని మనం గమనిస్తాం. అపో. 2లో నమోదు చేయబడినట్టు ఆ పెంతెకొస్తు దినం మొదలుకొని రాజ్యం యిక్కడనే ఉంది. అది ఈ లోక రాజ్యము కాదు. అది ఆత్మ సంబంధమైన స్వభావముగలది, పైనున్న పరలోకపు సింహాసనంనుండి క్రీస్తు దానిపై ఏలుబడి చేస్తున్నాడు.

## ఆయన యూదులను ప్రశంసించడు

అనేకులు నమ్మేదానికి భిన్నంగా, యూదులకు ప్రత్యేకమైన ఉపకారాలు చేయడానికి రాబోవడం లేదు. "ఇశ్రాయేలు జనాంగము తమ దేశాన్ని స్వాధీనపరచు కొందురని చెప్పే కొన్ని లేఖన భాగాలు లేవా?" అని నీవు అడగవచ్చు. దానికి జవాబు, అవును – అయితే ఇశ్రాయేలీయులు తమ వాగ్దాన భూమిని స్వాధీనపరచుకొన్నప్పుడే నెరవేర్చబడ్డాయి. తాను వాగ్దానం చేసిన భూమిని దేవుడు వారికి యిచ్చాడు. ఈ వాస్తవం నెహెమ్యా 9:8లో మరియు యెహోషువ 21:43-45ల్లో బహు గట్టిగా ప్రకటింపబడింది. "అంతయు నెరవేరెను" అని యెహోషువ 21:45 అంటుంది. ఈలాటి ప్రకటనల వద్దకు తిరిగి వెళ్లి, వాగ్దానాలను కోట్ చేసి, అవి యింకా నెరవేర్చబడలేదని చెప్పడం కేవలం లేఖనాలను తప్పుగా వర్తింపజేయడమే ఔతుంది.

"ఇశ్రాయేలీయులు తమ భూ భాగానికి పునరుద్ధరించబడతారనే ప్రవచనాలు లేవా?" అని నీవు అడుగవచ్చు. "అవును," ఈలాటి ప్రవచనాలన్నీ బబులోను చెరకు ముందు, వారు చెర నివాసులుగా ఉన్నప్పుడు, లేక ఇశ్రాయేలీయులు తమ స్వదేశానికి తిరిగి వచ్చేటప్పటికి సంబంధించినవే. ఇశ్రాయేలీయులను విడుదల చేసి, తమ స్వదేశానికి వెళ్ళమని కోరెషు శాసనం చేయడంతో పునరుద్ధరణకు సంబంధించిన వాగ్దానాలు నెరవేర్చబడ్డాయి (2 దినవృ. 36:23), మరియు జెరుబ్బాబెలు, ఎజ్రా, నెహెమ్యా నాయకత్వాలలో జనులు తమ స్వదేశానికి వచ్చారు. గనుక, పునరుద్ధరణకు సంబంధించిన లేఖన భాగాలను కోట్ చేసి వాటిని భవిష్యత్తునకు వర్తింపజేయడం లేఖనాలను వక్రంగా చిత్రించడమే ఔతుంది.

ఘనత్వముగల ఉత్తరువు (Great Commission) సమస్త జనములను కౌగలించు కొంటుంది (మత్తయి 28:19). ఒకవేళ యూదులు రక్షింపబడ్డారంటే, దేవుని సంకల్పంలో ఉన్న షరత్తుల ననుసరించియే జరుగుతుంది. నేడు జనముల మధ్య దేవుడు ఏ భేదాన్ని చేయడు (అపొ. 10:34, 35; ఎఫెసీ. 2:14-16); రక్షణ విషయంలో శరీరము ప్రాధాన్యం వహించదు (గలతీ. 3:26-29; రోమా 2:28, 29; గలతీ. 5:6; ఫిలిప్పీ. 3:3). క్రైస్తవులే దేవుని ఇశ్రాయేలు.

## రక్షింపబడడానికి ఆయన మరొక అవకాశాన్ని యివ్వడు

గద్దించి, హెచ్చరించి, రక్షించడానికి క్రీస్తు రాబోవడం లేదు. హెచ్చరించి రక్షించడానికి యింతకు ముందుగానే ఆయన వచ్చాడు. "ఈ దినముల అంతమందు" దేవుడు తన కుమారుని ద్వారా మనతో మాట్లాడుతున్నాడు (హెబ్రీ. 1:2). క్రైస్తవ యుగాన్ని సూచించడానికి "అంత్య దినాలు" అనే ప్రయోగం చేయబడింది. పెంతెకొస్తు దినాన తన ప్రసంగాన్ని చేసినప్పుడు, తన శ్రోతలు "అంత్య దినాల్లో" జీవిస్తున్నట్టు అతడు బోధించాడు (అపొ. 2:16, 17). "అంత్య దినాలు" అనే క్రొత్త నిబంధన ప్రయోగానికి, లోకాంతానికి ఏ సంబంధం లేదు; కాలానికి యిది చివరి యుగమని సూచించేది మాత్రమే. గనుక, యేసు హెచ్చరించడానికి రాడు, "అంత్య దినాలను" లేక యుగాన్ని సంపూర్తి చేయడానికి

వస్తాడు. అప్పుడు సకల జనములు తీర్పుకై ఆయన యెదుట పోగవుతారు.

## ముగింపు

క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, రక్షణ కొరకైన అవకాశం అంతరించి పోతుంది. సిద్ధపడినవారికి రక్షణ కొరకైన మరొక విధమైన అవకాశాన్ని కల్పించడు లేక అనుగ్రహించడు.

ఆయన రాకడకు నీవు సిద్ధంగా ఉన్నావా? అది ఇంకా ఆలస్యం కాకముందే ఆయన ప్రసాదించే రక్షణ అవకాశాన్ని చేపుచ్చుకో!